
# నవభూమి

## జిల్లా అనుబంధం

15 మార్చి ,2025 శనివారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

# తీరనున్న డయాలసిస్ రోగుల ఆర్థిక కష్టాలు

- మరో 10 డయాలసిస్ బెడ్లు అందుబాటులోకి
- 200 మంది రోగులకు డయాలసిస్ సేవలు
- 16న కొత్తగూడెం, పాల్వంచ కేంద్రాల్లో డయాలసిస్ మిషన్స్ ప్రారంభించనున్న ఎమ్మెల్యే కూనంనేని







**కొత్తగూడెం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషి ఫలిస్తోంది. నియోజకవర్గంలో డయాలసిస్ సేవలను విస్తరించాలనే లక్ష్యంతో నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం ఆస్పత్రిరో డయాలసిస్ మిషనలు పెంచి సేవలను విస్తరించడంతో, అదే విధంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని సాధించడంలో కూనంనేని సఫలీకృతులయ్యారు. అసెంబ్లీ ఎన్నికల వరకు నియోజకవర్గంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో కేవలం ఐదు యంత్రాలు మాత్రమే అందుబాటులో ఉండగా ఎమ్మెల్యేగా కూనంనేని గెలిసిన అనంతరం డయాలసిస్ రోగుల ఇబ్బందులను గుర్తించి మిషిన్ల సంఖ్యను పెంచేందుకు కృషిచేశారు. పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులను, వైద్యశాఖ ఉన్నతాదాధికారులను సంప్రదించి నియోజకవర్గానికి ఏడాదికాలంలో అదనంగా 15 యంత్రాలను మంజూరు చేయించగలిగారు. ప్రస్తుతం పాల్వంచలో ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు, కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రస్తుతం ఐదు మిషన్లు అందుబాటులో ఉండగా మరో ఐదు మిషన్లు అందుబాటులోకి రానున్నాయి. మార్చి 16న కూనంనేని చేతులమీదుగా నూతనంగా మంజూరైన మిషన్లు ప్రారంభింపచేయనున్నారు. నియోజకవర్గంలో 20 మిషన్లు డయాలసిస్ రోగులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుండగా ప్రతి రోజు రెండొందల మందికి డయాలసిస్ సేవలు అందనున్నాయి. కొత్తగూడెం ఆస్పత్రిలో 15 మిషన్లకు పెంచేందుకు కృషి జరుగుతోంది. ఎందుకు సంబందించిన సర్వే కూడా పూర్తి కాగా నెలరోజుల వ్యవధిలో మరి ఐదు మిషన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్ర వ్యాపితంగా ఏ నియోజకవర్గంలోనూ ఇరవై మిషన్లు అందుబాటులో లేని పరిస్థితి ఉండగా కేవలం కొత్తగూడెం నియోజకవర్గంలో కూనంనేని కృషితో పేద రోగులకు 20 మిషన్లు డయాలసిస్ సేవలు అందనున్నాయి. ప్రభుత్వ వైద్యశాలల్లో డయాలసిస్ యంత్రాలు అందుబాటులోకి రావడంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఒక్క సిట్టింగుకు సుమారు రూ.3 వేల నుంచి రూ.6వేలు వెచ్చించి పేదలు ప్రాణాలు నిలుపుకునే పరిస్థితులు అధిగమించినట్లైంది. డయాలసిస్ యంత్రాల మంజూరు కోసం, ప్రభుత్వ వైద్యం బలోపేతం కోసం ఎమ్మెల్యే కూనంనేని చేస్తున్న కృషిని పేద వర్గాలు హర్షిస్తున్నాయి.

# టేకులపల్లిలో గ్యాంగ్ వార్

- మత్తులో కత్తులతో విచ్చలవిడిగా దాడి చేసుకున్న యువకులు
- హెూలీ నాడు పట్టపగలు నడిరోడ్డుపై ఘటన
- గంజాయి, మద్యానికి బానిస అవుతున్న యువత

**టేకులపల్లి మార్చి 14 నవభూమి ప్రతినిధి :** హెూలీ పండుగ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రం టేకులపల్లిలో పట్టపగలు నడిరోడ్డుపై యువకులు గ్యాంగ్ వార్ కు పాల్పడ్డారు. ఈ గ్యాంగ్ వార్ లో సుమారు 25 నుంచి 30 మంది వరకు యువకులు పాల్గొన్నట్టు తెలిసింది. కత్తులతో స్వైర విహారం చేస్తూ ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు తీవ్రమైన కత్తి గాయాలు తగిలినట్టు తెలిసింది. యువకులంతా కూడా గంజాయి, మద్యం సేవించు ఉన్నట్టు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. ఇల్లందు, కొత్తగూడెం మెయిన్ రోడ్డులో టేకులపల్లి ఊరు బయట ఈ ఘటన సుమారు గంటపాటు కొనసాగింది. దాంతో రోడ్డుకి ఇరువైపులా ద్విచక్ర వాహనాలు బస్సులు, కార్లు ఇతర వాహనాలు నిలిచిపోయాయి. సినిమాను తలపించే విధంగా జరుగుతున్న కొట్లాటను ప్రయాణికులు ప్రత్యక్షంగా వీక్షించారు. మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పిడు గుద్దులతో దాడికి పాల్పడ్డారు. మత్తులో ఉన్న యువకులకు ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో వారు ఉన్నారు. రెండు గ్యాంగులుగా విడిపోయిన యువకులు గత కొద్ది రోజులుగా వారి మధ్య మాటల యుద్ధం, గొడవలు జరుగుతున్నట్టు తెలిసింది. అది కాస్త ముదిరి హెూలీ సందర్భంగా పీకలదాకా మద్యం సేవించి, గంజాయి తాగి విచ్చలవిడిగా కొట్టుకున్నారు. మండలంలోని తొమ్మిదో మైలు తండా, గోలియ తండా, మూడు తండా, సింగ్యాతండా, లచ్చు తండా, దాసు తండా, టేకులపల్లిలోని సినిమా హాలు బజారు, హనుమ తండా తదితర గ్రామాలకు చెందిన యువకులు ఈ గ్యాంగ్ వార్ లో భాగస్వాములు అయినట్టు తెలియ వచ్చింది. కాగా యువకులంతా 15 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల లోపు వయసు వారు కావడం విశేషం. మండలంలోని అనేక అడ్డాల్లో గంజాయి, మద్యం విచ్చలవిడిగా దొరుకుతుండటంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్టు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సమాచారం అందుకున్న టేకులపల్లి పోలీసులు గ్యాంగ్ వార్ కు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది

# కనికరించని ప్రభుత్వ వైద్యులు

- గర్భసంచి ఆపరేషన్‌కు నెలలుగా తిరుగుతున్న మహిళ

**కొత్తగూడెం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన సేవలు అందటం లేదు. రోగులు ఆపరేషన్ కోసం అస్పత్రుల చుట్టు తిరుగుతున్నారు. అయిన వైద్యులు కనికరించటం లేదు. పెనగడప చెందిన ఓ మహిళకు గర్భ సంచి ఆపరేషన్ కు పాల్వంచ, కొత్తగూడెం ఆస్పత్రుల్లో చాలా రోజులుగా తిప్పుతున్నారు. ముందుగా పాల్వంచ ప్రభుత్వ అస్పత్రి కి వెళ్తే బ్లడ్ తక్కువగా ఉంది.బ్లడ్ ఎక్కించుకుని రమ్మన్నారట. బ్లడ్ ఎక్కించుకుని వెళ్తే ఇప్పుడు అంత అధ్బుతం గా ఉంది. తరువాత ఆపరేషన్ చేయించుకోమ్మన్నారు. కొత్తగూడెం ప్రజలకు వరం రామ వరం మాత శిశు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తే మూడు రోజులు ఆసుపత్రిలో బెడ్ పై ఉంచుకుని ఇప్పుడు డాక్టర్‌లు లేరు ,తరువాత ఆపరేషన్ చేస్తామని వెనక్కి పంపేశారు. గుండె జబ్బు ఉందేమో అది చెక్ చేసుకుని రమ్మన్నారట.. అది అయింది. అయిన వైద్యం మాత్రం అందలేదు ఆమె పని చేసుకుని బతకాలి. పనిచేయాలంటే ఊడవాలంటే ఇబ్బందిగా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది ఓ అధికారి పత్రికల్లో వచ్చేవి పట్టించుకోవద్దు, మీ పని మీరు చేస్తూ ఉండండి అన్నారని సమాచారం

# కొత్తగూడెంలో మెడికల్ మాఫియా

- రోగులను పీల్చి పిప్పి చేస్తున్న కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు
- చివరి నిమిషంలో చేతులెత్తెస్తున్నారు
- రోగిని బయటకు తరిమేస్తున్నారు
- అంబులెన్సు వెళ్లే దారిలేని ఆసుపత్రులు
- పేరుకే మల్టీ స్పెషాలిటి, అంతా డొల్ల

**కొత్తగూడెం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా కేంద్రం. పారిశ్రామిక ప్రాంతం. అమాయక గిరిజనులు చుట్టుపక్కల అధికంగా ఉండే ప్రాంతం. దీనితో కొన్ని ప్రైవేట్ మేనేజ్మెంట్ ఆసుపత్రులు కొత్తగూడెం పై దృష్టి సారించాయి. దారిలేకున్నా, ఆ ఆసుపత్రి కి అంబులెన్సు వెళ్లే అంత మార్గం లేకున్నా కూడా గల్లీల్లో సైతం అధికారులు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతులు ఇస్తున్నారు. కొత్తగూడెం లో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు రోగులను అందిన కాడికి దోచుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయిన పట్టించుకునే వారే కరువయ్యారన్న విమర్శలు వెల్లవెత్తుతున్నాయి. అందమైన ప్రకటనలు బ్రోచర్లుతో మేనేజ్మెంట్ హాస్పిటల్ కొత్తగూడెంలో వెలిశాయి. మల్టీ స్పెషాలిటీ బోర్డులతో దర్శనమిస్తున్న ఈ ఆస్పత్రిలో ఆ స్థాయి వైద్యం ఉండడం లేదు. కనీసం డాక్టర్ లు ఉండటం లేదు. ఆపరేషన్ థియేటర్లు లేకున్నా కూడా మల్టీ స్పెషాలిటీ పేరుతో వైద్యం మమా అనిపిస్తున్నారు. ఎటువంటి వైద్య పరికరాలు, వైద్యులు ఆపరేషన్ థియేటర్లు, నిష్ణాతులైన సిబ్బంది లేకపోయినా వైద్యం పై అవగాహన లేకుండానే తూతూ మంత్రంగా కేవలం పెట్టుబడులు పెట్టి తిరిగి సంపాదించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఇందులోకి వచ్చిన రోగిని అందిన కాడికి దండుకుంటున్నారు. ఉన్నతాధికారులు కూడా ఈ ఆస్పత్రులపై దృష్టి పెట్టకపోవడంతో వారు ఆడింది ఆటపాడింది పాటగా కొనసాగుతుంది. రోజుకు ఆసుపత్రిలో రోజుకు ఓ పంచాయతీ సెటిల్మెంట్ 30 వేల బిల్లు అయితే లక్షల్లో బిల్లు వేయడం దాన్ని తగ్గించుకుంటూ వచ్చే చివరికి రూ 50 వేలు అయినా వసూలు చేయడం ఇదంతా షరా మామూలుగా మారిందన్న విమర్శలున్నాయి. కొత్తగూడెంలో మెడికల్ మాఫియా రాజ్యమేలుతుందని చెప్పుకోవాలి. మరికొన్ని ఆసుపత్రిలో ఆర్ఎంపీ లపై ఆధారపడడం, ఆర్ఎంపీలను ఏజెంట్లుగా పెట్టుకొని పేషంట్లను వారి ద్వారా రప్పించుకోవడం, మరి కొన్ని ఆసుపత్రిలో బయట నుండి డాక్టర్స్ ని పిలిపించి వైద్యం చేయించడం, వారు సరైన సమయంలో అందుబాటులో లేకపోవడం, అత్యవసర, ఆపద సమయాల్లో వచ్చిన వారిని దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.సరైన ఫిజియో థెరపిస్ట్ లేకుండానే ఈ ఫిజియో థెరపీ కూడా చేసేస్తున్నారు. పగలైతే ఒక రేటు, రాత్రి అయితే మరో రేటు ఉన్నట్టు బిల్లు చేస్తున్నారు. ఆఖరికి సరైన వైద్యం అందక అటు డబ్బులు ఇటు ప్రాణాలు పోయి శవమును ఇంటికి పట్టుకెళ్లే పరిస్థితి ఉంది. రోగి రాగానే అడ్వాన్సుగా రూ.20 నుండి రూ.30 వేలు కట్టించుకొని రెండు మూడు రోజులు కాలయాపన చేస్తూ బిల్లు పెంచుకుంటూ పోయి రోగి కుటుంబ సభ్యులకు సరైన సమాచారం ఇవ్వకుండా వైద్యం అందించకుండా, ఆఖరి నిమిషంలో ఖమ్మం, హైదరాబాద్ రిఫర్ చేసే చేతులు దులుపుకుంటున్నారు. బ్రతుకు జీవుడా అంటూ రోగిని తీసుకొని కుటుంబ సభ్యులు అంబులెన్స్ కి వేల రూపాయలు తగలబెట్టి వెళుతుండగా మార్గమధ్యంలోనే ప్రాణాలు విడుస్తున్న సంఘటనలు ఉన్నాయి.కొత్తగూడెం మెడికల్ మాఫియాపై కలెక్టర్ సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తరచూ కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై డిఎంహెచ్ఓ కు ఫిర్యాదులు అందుతున్నాయి.ఆసుపత్రి వద్ద కొంచెం ఆందోళన మొదలువ్వగానే పోలీసులు రక్షణగా వస్తున్నారు

# పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చిరుకానుక



**బూర్గంపాడు మార్చి 14 నవభూమి:** బూర్గంపాడు మండలంలో మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నాగూర్ ఘని ( హొటల్ హనీఫ్ ) పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల ప్రతిభను గుర్తించి రంజాన్ పండుగ సందర్భంగా కార్మికులకు చిరు కానుకగా దుస్తులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని, ఉదయం 6 గంటలకే విధులు నిర్వహిస్తూ గ్రామపంచాయతీని శుభ్రపరచుటలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర అత్యంతకీలకమని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే పండుగ రంజాన్, కటోర భక్తిశ్రద్ధలతో దీక్ష చేస్తూ రోజుకు 14 గంటల ఉపవాసం ఉంటూ దాదాపు 30 రోజులు పండుగను జరుపుకునే ముస్లిం సోదరులకు అల్లా మంచి ఆయురారోగ్యాలను ఇవ్వాలని కోరారు. రంజాన్ పవిత్రతను తెలిపారు. మనసును, శరీరాన్ని అదుపు చేస్తూ దీక్ష చేస్తున్న ముస్లిం సోదరులకు మంచి జరగాలని అన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ

**హోలీ సోదరుభావాన్ని పెంచుతుంది**

**విశ్వశాంతిలో హోలీ వేడుకలు**





**సత్తుపల్లి, నవభూమి, మార్చి 14 :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ. హోలీ అనగా అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం... ఒకరి ముఖానికి ఒకరు రంగులు పూసుకుని శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులు హోలీ సందడి చేశారు. ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహితులతో కలిసి ఉత్సాహంగా రంగులతో ఆడుకున్నారు. రంగులు చల్లుకోవడం ద్వారా ఐక్యత, సోదర భావం చాటుకున్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రంగుల పండుగ హోలీ ప్రజలను ఏకం చూస్తుందన్నారు. హోలీ పండుగ విశిష్టతను వివరించారు. హిరణ్య కశ్యపుడు అనే రాక్షస రాజు బ్రహ్మ దేవుని వరం చేత దృష్ట అహంకారిగా మారి తన కుమారుడు ప్రహ్లోదుడుతో సహా ప్రజలను హింసించిన తీరును వివరించారు.

# ఏజెన్సీ గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం

- **మద్యం వ్యాపారుల నయా దందా**
- **మద్యానికి బానిస అవుతున్న గ్రామీణ యువత**
- **బెల్ట్ షాపుల రద్దు కై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు జరిగేనా...?**
- **పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**



**ములకలపల్లి మార్చి 14 నవభూమి:** మండలంలో వైన్ షాపు వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి,బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న పరిస్థితి ములకలపల్లి మండల కేంద్రంలో నెలకొంది.మండల పరిధిలో ములకలపల్లి లో రెండు వైన్స్ షాపులు అయితే ఒకటే సిండికేట్ షాపుగా,జగన్నాధపురం లో రెండు వైన్స్ షాపులు అయితే ఒకటే సిండికేట్ షాపు గా మొత్తం నాలుగు షాపులకు బదులు రెండు మద్యం దుకాణాల ను మద్యం వ్యాపారులు నడిపిస్తూన్నారు.ములకలపల్లి మండల కేంద్రం ఉండాల్సిన వైన్స్ షాపులు కిలోమీటర్ల దూరం ఉండటంతో మద్యం ప్రియులు ఇబ్బందులు పడుతున్నారని మద్యం ప్రియులు వాపోతున్నారు.వైన్స్ దుకాణాలను గ్రామానికి దూరం ఉంచి,మండల కేంద్రం లో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూన్నారని,బెల్ట్ షాపులను ఆశ్రయించడం వల్ల ఒక మద్యం బాటిల్ పై 20 నుంచి రూ 30,ఫుల్ బాటిల్ కి రూ 50 నుండి 100 రూ వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మద్యం ప్రియుల నుంచి ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.మండలం లో ఉన్న నాలుగు మద్యం దుకాణాలు సిండికేట్ అయ్యి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ బెల్ట్ షాపుల ద్వారా మద్యం ప్రియుల జేబులను ఖాళీ చేస్తున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.మద్యం దుకాణాల వ్యాపారుల దందా జోరుగా సాగుతోంది. ఎటువంటి అనుమతులు లేకుండా పూసుగూడెం, పోగళ్ళపల్లి, తిమ్మంపేట, చాపరాళ్లపల్లి ఇతర ప్రాంతాల్లో స్టాక్ ఏర్పరచుకొని మద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు విస్తృతంగా తరలిస్తున్నారు.మండలంలోని ఏ ప్రాంతానికి వెళ్ళిన బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది.గతంలో ఉన్న వాటి కంటే రెట్టింపు లో బెల్ట్ షాపులు ఏర్పాటు తో వైన్స్ షాపుల యాజమానులు జేబులు నింపుకుంటున్నారని మండల ప్రజలు వాపోతున్నారు.మద్యం ప్రియుల జేబులు గుల్ల చేస్తూ మద్యం వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.మద్యం ప్రియులు బెల్ట్ షాపుల యాజమాన్యాన్ని గట్టిగా ప్రశ్నిస్తే మా వద్ద వైన్స్ షాపుల యాజమాన్యం క్వార్టర్ కి 10 రూ నుంచి 100 రూపాయల వరకు అదనంగా వసూలు చేస్తున్నారని మేము తక్కువ రేటుకు ఇస్తే నష్ట పోతామని హెచ్చరిస్తూ బెల్ట్ షాపుల యాజమాన్యల అగాడాలు ఇంత అంత లేవని పలువురు వాపోతున్నారు.వైన్స్ షాపులలో దొరకని మద్యం బాటిల్ లు బెల్ట్ షాపులలో దర్శనమిస్తాయని ఇదేక్కడి న్యాయం అని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఎనీటైం బెల్ట్ షాపులలో మద్యం దొరుకుతుందని 24 గంటలు పాటు బెల్ట్ షాపులు తెరిచి దర్శనమిస్తాయని పలువురు ఆరోపిస్తున్నారు.బెల్ట్ షాపుల వద్ద అనేక సందర్భాల్లో గొడవలైన సందర్భలు ఉన్నాయి.బెల్ట్ షాపుల దోపిడీ పై ఎవరైన పిర్యాదు చేస్తే,ఇదివరకు కొంతమంది ఎక్సేంజ్ పోలీసులు నిర్వాహకులకు సమాచారం ఇచ్చి నామమాత్రపు దాడులు చేసేవారు.ఆ తర్వాత వారి నుంచి మామూళ్లు వసూలు చేసి బెల్ట్ దందా కు సపోర్ట్ చేస్తున్నారని పలువురు స్థానికులు వాపోతున్నారు.దీంతో నిర్వాహకులు ఎలాంటి భయం లేకుండానే దందా జోరుగా సాగిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలో బెల్ట్ షాపులు క్లోజ్ చేస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు.జోరుగా మద్యం ప్రియుల జేబులు ఖాళీ చేస్తున్నా బెల్ట్ షాపులను తనిఖీలు నిర్వహించి బెల్ట్ షాపులను క్లోజ్ చేయాలని పలువురు డిమాండ్ చేస్తూన్నారు.బెల్ట్ షాపులను నియంత్రించేందుకు టాస్కోఫర్స్ పోలీసులు రంగంలోకి దిగి బెల్ట్ షాపుల పై మెరుపు దాడులు నిర్వహించాలని క్వార్టర్ అదనంగా పైసలు వసూలు చేస్తున్న వైన్ షాపు వ్యాపారుల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వాపోతున్నారు

# ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- **రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల తనయుడు యుగేందర్**







**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 14:** ప్రజా ప్రభుత్వంతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ అన్నారు. మండల పరిధిలోని బారుగూడెం శ్రీ సిటీలో నూతనంగా ఏర్పాటుచేసిన అనన్య మినరల్ వాటర్ ప్లాంట్ ను తుమ్మల యుగేందర్ చేతులమీదుగా శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే ప్రజాప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందని తెలిపారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ అందించి అన్నదాతకు అండగా నిలిచిన ప్రభుత్వం ప్రజాప్రభుత్వమే అన్నారు. గత ప్రభుత్వం చేయలేని విధంగా అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ళు, ఇంటి స్థలం అందించడం జరుగు తుందన్నారు. అనంతరం ప్రజలకు అతి తక్కువ ధరకే మినరల్ వాటర్ అందిస్తున్న అనన్య మినరల్ వాటర్ ప్లాంట్ యజమాని కాకాని యశంత్ చౌదరి, దివ్య శ్రీ దంపతులను యుగేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ చైర్మన్ గరికపాటి వెంకట్రావు, డైరెక్టర్ గరికపాటి విజయ్, జ్యోతి దంపతులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు తమ్మినేని నవీన్, విజయ్ రెడ్డి, నాగండ్ల దాసయ్య, భార్గవ్, రాజేష్, నరేష్, దావూద్, రవి తదితరులు పాల్గొన్నారు.

# హెూలీల రంగ హెూలీ

## రంగుల్లో తేలియాడిన చిన్నారులు, యువత







**ఖమ్మం, నవభూమి మార్చి 14:** రంగుల పండుగ హెూలీనీ పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం నగరంలో పెద్ద ఎత్తున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. గురువారం నగరంలోని వివిధ కూడళ్ళలో కాముని దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు పెద్దలు ఇంటింటికి తిరుగుతూ కాముని దహనానికి కావలసిన కట్టెలను, పుల్లలను సేకరించి కూడళ్ళలో కట్టలను పేర్చి కామ దహనం నిర్వహించి దాని చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ హెూలీలా రంగా హెూలీ అంటూ కేరింతలు కొడుతూ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం ఉదయం వివిధ రంగులను చేతపుని స్నేహితులు బంధువులు లకు ఒకరినొకరు రంగుల పులుముకుంటూ ఉత్సాహభరితంగా హెూలీ పండుగను హెూరెత్తించారు. యువత ద్విచక్ర వాహనాలపై కేరింతలు కొడుతూ అరుపులతో నగరవంత తిరుగుతూ పరిచయం ఉన్న లేకున్నా అందరికీ అందరి పై రంగులు చల్లుతూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ హెూలీ సందడిని హెూరెత్తించారు. కొంతమంది ఆర్గనైజర్లు ప్రత్యేకమైన టెంట్లు వేసి వాటిని వివిధ రకాలుగా ఆకర్షణీయంగా అలంకరించి డీజే లతో ఈవెంట్స్ ను ఏర్పాటు చేయడం విశేషం.

# ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్

**ఖమ్మం నవభూమి మార్చి 14 :** ప్రపంచ గతిని మార్చిన మార్క్సిస్టు మేధావి కారల్ మార్క్స్ అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రపంచంలోని సర్వ సమస్యలకు పరిష్కారం చూపగలిన ఏకైక సిద్ధాంతం మార్క్సిజం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సందర్భంగా సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ మార్క్స్ గతించి 141 సంవత్సరాలు గడిచినప్పటికీ తన సిద్ధాంతంతో కోట్లాది మంది ప్రపంచ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన సిద్ధాంతం అజరామరమని అమలుకు నోచుకున్న చోట భూతల స్వర్గాన్ని సృష్టించిందని ఆయన తెలిపారు. యావత్ ప్రపంచం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయినప్పుడు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నిత్యం అవహేళన చేసే బూర్జువా శక్తులు సైతం కారల్ మార్క్స్ ప్రతిపాదిత మార్గాలను అధ్యయనం చేసి ఓ పరిష్కార మార్గం కోసం అన్వేషించాయన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం కోసం కారల్ మార్క్స్ నిరంతరం తపించాడన్నారు. శ్రమకు తగిన ఫలితం దక్కాలని ఉత్పత్తి శక్తులే ఫలితాలను అనుభవించాలని ఆయన సూచించారన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మత ఉన్మాదం దేశ భవిష్యత్తుకు గొడ్డలి పెట్టుగా మారనున్నాయని హేమంతరావు తెలిపారు. ప్రజా చైతన్యంతో మార్క్సిజం మార్గంలో పయనించడమే ప్రస్తుత దేశ సమస్యలకు పరిష్కారమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, రావి శివరామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, మందా వెంకటేశ్వర్లు, పోటు పూర్ణచందర్రావు తదితరులు పాల్గొన్నారు.




# ఐపిడిప మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ సంబరాలు




**భద్రాచలం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** హెూలీ పండుగ అనేది గిరిజనులు మరియు మార్వాడీలు సాంప్రదాయ బద్దంగా జరుపుకునే పండుగ హెూలీ అని, చిన్నపిల్లల నుండి పెద్దవారి వరకు రంగులు పూసుకుని ఆనందంగా కేరింతలు కొడుతూ సంతోషంగా హెూలీ పండుగ జరుపుకుంటారని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సతీమణి శ్రీమతి మనీషా అన్నారు. శుక్రవారం నాడు హెూలీ పండుగ సందర్భంగా ఐటీడీఏ ఆవరణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ సూచనల మేరకు ఆమె తన కుటుంబ సభ్యులతో మరియు ఐటిడిఏ మహిళ సిబ్బందితో ఆనందంగా కేరింతలు కొడుతూ హెూలీ పండుగ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది చిన్న పిల్లలు అందరూ కూడా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ అనేది సంతోషంగా జరుపుకోవాలని, వాగులు, వంకలు, గోదావరి స్నానానికి వెళ్లి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని, మనలో ఉన్న చెడుని తొలగించుకోవాలని, ఈ సంవత్సరం పాటుగా మనం చేసినటువంటి కార్యక్రమాలు అన్నీ కూడా మర్చిపోయి ఇకనుంచి మనకు మంచి జరగాలి అని కోరుకుంటూ అలాగే సమాజానికి కూడా మంచి జరగాలని ఉద్దేశంతో హెూలీ పండుగను ప్రతి సంవత్సరం జరుపుకుంటామని, ముఖ్యంగా మన దేశంలో ఉన్నటువంటి బంజారా, కోయ, ఆదివాసి గిరిజన తెగలు ఎక్కువగా చేసుకునే పండుగలలో హెూలీ పండుగ ఎంతో ముఖ్యమైనదని, మనతో పాటుగా మార్వాడి సోదరులు కూడా ఈ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని, భారత దేశంలో ముఖ్యంగా దక్షిణ భారత దేశం కంటే ఉత్తర భారత దేశంలో హెూలీ పండుగను దిగ్విజయంగా చేసుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి అధికారులు, ఆదివాసి గిరిజనుల కుటుంబాలు, ఉపాధ్యాయులు, గిరిజన విద్యార్థినీ విద్యార్థులు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ మరి ఒకసారి హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు. అనంతరం ఐటీడీఏ మహిళ సిబ్బంది మరియు ఐటీడీఏ నివాస గృహాలలోని మహిళలు చిన్నపిల్లలతో కుటుంబ సభ్యులతో కలిసి రంగులు చల్లుకొని అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ,ఏసీఎంవో రమణయ్య, డి ఈ డి కళాశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, మరియు ఐటీడీఏ లోని వివిధ విభాగాల సిబ్బంది రామకృష్ణారెడ్డి, రాందాస్, సమ్మయ్య, రమణమూర్తి, మీసాల కృష్ణయ్య, వీరాస్వామి, ప్రసాద్,మహిళా ఉద్యోగులు మాధవి, ప్రియాంక, పద్మ, సుజాత, సుధారాణి, డి ఈ డి కళాశాల విద్యార్థినిలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపడుకుంటా

- స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి
- మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు




**అశ్వారావుపేట రూరల్ మార్చి 14 నవభూమి:** అశ్వారావుపేట నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ,మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఈరోజు అశ్వారావుపేట మండలం, మామిళ్ళవారిగూడెం గ్రామం లో కనకం కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు. అనంతరం వనపర్తి మోహన్ రావు నివాసంలో స్థానిక ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత వచ్చిందని.అధికారంలోకి రావాలనే ఆశతో అడ్డగోలుగా హామీలిచ్చి ఈరోజు అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేసి కాలక్షేపం చేస్తున్నారని.ఏ క్షణం ఎవరి సీటు పోతుందో అనే భయంతో ప్రజలను,పరిపాలనను గాలికి వదిలేసి ప్రతి ఒకరు దోచుకునే,దాచుకునే పనిలో ఉన్నారని.ప్రజల్లో వ్యతిరేకత ఉనందున స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి సైతం వెనకడుగు వేస్తున్నారని..రాబోయే రోజుల్లో ఏ నిమిషమైన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక తప్పదని...ఆ సమయంలో నాయకులు,కార్యకర్తలు అందరు సమన్వయంతో పని చేస్తూ ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని వివరించాలని.నేడు కష్టంలో పార్టీకి అండగా ఉన్న ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో అదే స్థాయిల గౌరవం దక్కే విధంగా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ మూర్తి,మండల బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జుజ్జూరి వెంకన్న బాబు,మోహన్ రెడ్డి,చిన్న సత్యనారాయణ,తాండ్ర యుగంధర్,కూరపాటి నరేష్,మిండ శ్రీనివాస్ రావు,కొర్సా ప్రతాప్,పొట్టా రాము,వనం బాబురావు, యాసం శ్రీను, తాటి వెంకప్ప, సింగిరాల నాగేంద్ర, రత్నకర్, కొనకళ్ళ శ్రీనివాస్ రావు, తదితరులు ఉన్నారు

# మహబూబాబాద్ పట్టణంలో ఘనంగా పద్మశాలి కుటుంబాల హెూలీ సంబరాలు

**మహబూబాబాద్ టౌన్ మార్చి 14,నవభూమి:** శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలోని పద్మశాలి కుటుంబ సభ్యులు సతీసమేతంగా హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు. కుల బంధువులతో కలిసి రంగుల హెూలీ ఆడుతూ ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా పద్మశాలి పెద్దలు మాట్లాడుతూ, కుల బంధువులందరితో కలిసి ఉండటం ఎంతో హర్షణీయమైన విషయం. పద్మశాలిలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలంటే మనందరం ఐక్యంగా ముందుకు సాగాలి. కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో ఉండాలని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా, కులంలో ఇంకా అట్టడుగున ఉన్న కుటుంబాలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని, రాజకీయ రంగంలో కూడా పద్మశాలిలకు మంచి స్థానం దక్కించాలి అనే దిశగా రౌండ్ టేబుల్ సమావేశం లో అందరూ ఏకాభిప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు

# సుజాతనగర్‌లో ఘనంగా హెూలీ సంబరాలు

## హెూలీ అందరి జీవితాల్లో రంగులు నింపాలి

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**కొత్తగూడెం, మార్చి 14,నవభూమి ప్రతినిధి:** పండగ వేళ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నాయకులు, కార్యకర్తలతో కలిసి రంగులు చల్లుతూ హెూలీ పండగ సంబరాలలో మునిగిపోయారు. హెూలీలో సాంప్రదాయ రంగులు పూసుకున్నారు. ఈ హెూలీ పండుగ అందరి జీవితాల్లో రంగులు నిండాలని వారి జీవితాలు రంగుల మాయం కావాలని ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు

# ఉత్తమ అంగన్వాడి టీచర్‌గా ఆదిలక్ష్మికి అవార్డు



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 14:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీ నగర్ అంగన్వాడి టీచర్ డి ఆదిలక్ష్మిని ఉత్తమ ఉద్యోగిగా గుర్తించి అవార్డు, ప్రశంస పత్రాలు అందజేశారు.స్త్రీశిశు సంక్షేమశాఖ మధిర ప్రాజెక్టు పరిధిలోని ఎర్రుపాలెం మండలం మూడవ సెక్టార్ పరిధిలోని లక్ష్మీనగర్ అంగన్వాడి టీచర్ డి.ఆదిలక్ష్మి ఉత్తమ అవార్డుకు ఎంపిక యింది.మహిళాదినోత్సవం సందర్భంగా ఉత్తమ అంగన్వాడి టీచర్ అవార్డును ప్రశంస పత్రాన్ని గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ సమక్షంలో జిల్లాఅధికారులు చేతుల మీదగా ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డుకి ఎంపికైన ఆదిలక్ష్మికి అంద జేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల ఖమ్మం జిల్లాలో వివిధ శాఖలలో ఉత్తమ ఉద్యోగులుగా ఉత్తమ అవార్డుకు ఎంపికైన ఉద్యోగులకు మహిళా దినోత్సవం సందర్భంగా మెమొంటోఅవార్డులు ప్రశంస పత్రాన్ని గురువారం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర ప్రాజెక్టు అధికారు లు సి.డి.పి.ఓ,బాలాత్రిపుర సుందరి,ఏ. సి.డి.పి ఓ, కృష్ణ శ్రీ,సూపర్వైజర్లు,సునీత, సరిత,పలువురు అధికారులు,సిబ్బంది, పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు మృతి



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 14 :** మండల పరిధిలోని మొలుగుమాడు గ్రామానికి చెందినరైతు తోట వెంకటేశ్వ రావు (37) తండ్రి రామారావు,అప్పుల బాధతో పురుగుమందుతాగి మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.వెంకటేశ్వరరావు భార్య వర లక్ష్మి,ఎస్ఐ వెంకటేష్ తెలిపిన వివరాలు వెంకటేశ్వరరావు తనసొంత పొలం రెండు ఎకరాలతో పాటుగా ఐదు ఎకరాలు కౌలు కు తీసుకొని,అప్పులు తీసుకొని మిర్చి తోట వేశాడని,వ్యవసాయంలో నష్టాలు రావడంతో ఈనెల 7వ తేదీన మిర్చి తోట చూసి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి మిర్చి తోట వద్ద పురుగుమందు తాగినట్లు ఇంట్లో చెప్పాడని వెంటనే కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించి వైద్యం అందిస్తుండగా గురు వారం రాత్రి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్లో మృతి చెందినట్లు తెలిపారు.వెంకటేశ్వర రావుకు భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.వెంకటేశ్వరరావు మృతిపై భార్య వరలక్ష్మి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# శ్రీ బొమ్మల వంశీయుల వేల్పుల పండుగ శ్రీ సమ్మక్క -సారలమ్మ జాతర





**ఆళ్లపల్లి మార్చి 14 నవభూమి:** జాతర శుభ సందర్భంగా మండల స్థాయి వాలీవాల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులు ప్రథమ బహుమతి బోడాయి కుంట రూ.5016లు, ద్వితీయ బహుమతిచంద్రాపురం రూ.3016లు, తృతీయ బహుమతి రూ.1516లు, బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమము నకు ముఖ్య అతిధిగా జోగ.రాంబాబు టి పి టి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బహుమతులు అందచేసిన తదనంతరం ఆయన మాట్లాడుతూ మా కోయజాతి లోని పుట్టు పూర్వోత్తరాలు తెలియ పరిచే పండుగలే వేల్పుల పండుగలు. కోయ జాతిలో గోత్రాలు మూడవ, నాల్గవ, ఐదవ, ఆరవ, ఏడో గట్లు గాను, ఇక వేల్పులు (దేవతలు ) పగిడిద్ద రాజు, లక్ష్మి దేవత, రెక్కల రామక్క, నరణసూరుడు, గడికామ రాజు, దండి మారమ్మ,యడమ రాజు, యిలా ప్రతీ ఇంటి పేరు వారికి వేల్పులుంటాయి.ఈ వేల్పుల పండుగ తెలంగాణ, ఆంధ్రా, ఒడిస్సా,ఛత్తిస్ ఘడ్ రాష్ట్రాల లోని కోయ వారు, సంవత్సరము, రెండు సంవత్సరాలకు,మూడు సంవత్సరాలకొక సారి జరుపు కుంటారు.ఈ వేల్పుల గుడ్డ,ఎట్టి ని గుడ్డ దీన్ని డాల్ గుడ్డ అంటారు.కోయ డో లీ లు కోయ చరిత్ర ను చెప్పు తారు.ఈ డాల్ గుడ్డ లో బొమ్మలరూపం లో కోయ వారి చరిత్ర ఉన్నదని,ఉపవాసముండి దీన్ని తయారు చేస్తారు అన్నారు.ఈ పండుగ ఆరంభాని కి ముందే ఆ ఇంటి పేరు వారు వేల్పుల గద్దె ను శు భ్రపరిచి,పసుపు,కుంకుమ,నై వేద్యం(కోడి ని )ఇచ్చి పండుగ ఏ రోజు జరిగే ది,ముందు గా తమ ఇంటి పేరు వారెక్క డెక్క దున్నారో అచ్చటి కి వార్తలు పంపిస్తా రు,పూజారులు,వడ్డె వీరి ఆధ్వర్యంలో ఈ పండుగ లు నిర్వహిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో జోగ.సారయ్య,చిన గౌరయ్య,లక్ష్మి నర్సు,కనకరాజు,ఈసం సమ్మయ్య,నారాయణ,వసంత రావు,శ్రీను, లక్ష్మయ్య,రామయ్య,పాయం,సత్యనారాయణ,మద్దెల పాపరావు, పాయం పాపా రావు,కొమరం బొర్రయ్య,గోగ్గల.రమేష్,క్రీడాకారులు,గ్రామ కమిటీ సభ్యులు,భక్తులు విశేషంగా హాజరై మొక్కలు చెల్లించు కున్నారు.

# మోదుగు పువ్వుల రంగుల హేల వసంతాల కేళి

■ మండల వ్యాప్తంగా హెూలీ పండుగ సంబరాలు







**జూలురుపాడు, మార్చి 14 (నవభూమి ప్రతినిధి)** సంవత్సరంలో ఆరు ఋతువుల లో వసంతానికి చాల ప్రత్యేకత ఉంది.ఆకు రాలిన చెట్లు చిగురించి పచ్చదనాన్ని పరచుకుంటుంది.చెట్టుకొమ్మపై కోయిల తియ్యని రాగాలు తీస్తూ మనస్సు రంజింప జేస్తుంది.వసంత ఋతువు ఆగమ సూచికగా పచ్చని వనంలో ఎర్రని మోదుగు పూలు వసంతానికి స్వాగతం పలుకుతాయి. పూర్వ కాలంలో మోదుగు పూల తో తయారు చేసి ప్రకృతి రంగులు చల్లుకుంటూ వసంత కేళి పండుగ జరుపు కునేవారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శు క్రవారం చిన్న పెద్ద తేడా లేకుండా విద్యార్థులు,యువతి యువకులు పెద్దలు వీధులలో స్నేహితుల తో సరదాగా గడిపారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆడి పాడారు. హెూలీ పండుగ పుట్టు పూర్వోత్తరాల కు సంబంధించి అనేక కథనాలు ప్రచారంలో వున్నప్పటికీ మానవ సంబంధాలను,స్నేహాన్ని బలోపేతం చేస్తుందనుటలో ఏమాత్రం సందేహం లేదు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వేడుకలు సంతోషంగా జరుపుకున్నారు.యువకులు బృందంగా ఏర్పడి స్నేహితుల ఇళ్ళకు వెళ్ళి శు భాకాంక్షలు తెలుపుకున్నారు.ఒక సినీ గేయ రచయిత చెప్పినట్టు స్నేహానికన్న

మిన్న లోకాన లేదురా, కడ దాక నీడ లా నిను వీడి పోదురా,

నీ గుండెలో పూచేటిది,నీ శ్వాస గా నిలిచేటిది ఈ స్నేహ మొకటేనురా అన్నట్టు ఈ వసంత కేళి స్నేహాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతూ మంచి స్నేహాలు కల కాలం నిలవాలని ఆశిస్తూ వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ 142వ వర్ధంతి సభ

**భద్రాచలం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** సమస్త మానవాళికి మార్క్ రాసిన గ్రంథమే మార్గదర్శమని మానవ కళ్యాణానికి మార్క్సిజమే మార్గమని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ బి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్లు మార్క్స్ 142వ వర్ధంతి సభలో ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రపంచవ్యాప్తంగా రానున్న ఆర్థిక సంక్షోభానికి మార్స్ గ్రంథమే ప్రత్యన్యాయం అని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న యుద్ధాలకు సామ్రాజవాదాలు అవలంబిస్తున్న ఆర్థిక విధానాలే కారణమని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలను నిర్మించడమే మార్క్స్ ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఈ వర్ధంతి సభకు సిపిఐఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అధ్యక్షత వహించగా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట్రామారావు డి సీత లక్ష్మి సంతోష్ కుమార్ పట్టణ



కమిటీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు కుంజా శ్రీనివాస్ సంద్ర భూపేంద్ర కోరాడ శ్రీనివాసరావు రవి డి రామకృష్ణ ముత్తయ్య తదితరులు పాల్గొని మాకు చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు

# రంజాన్‌లో దానధర్మాలకు విశేష ప్రాధాన్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

### ఇమాన్,నమాజ్,రోజా,జకాత్, హజ్,ఇస్లాం మూల స్తంభాలు, రాష్ట్ర మైనారిటీ నాయకులు, నయీమ్ ఖురేషి





**కొత్తగూడెం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం రైల్వే కాలనీ మస్జిద్ ఏ బైతునూర్ నిర్వాహకుల,అమీర్ ఖాద్రి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు, సిపిఐ జిల్లా కార్యదర్శి షాబిర్ పాషా,రాష్ట్ర మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, హాజరయ్యారు. ఈ కఠోర ఉపవాస దీక్షలో భాగమైన ముస్లిం సోదరులకు వారి కుటుంబ సభ్యులకు రంజాన్ నెల శు భాకాంక్షలు తెలిపారు. ఇఫ్తార్ విందులో మసీదు కమిటీ సభ్యులు,ఖాజాభాయ్, ఖిమత్భాయ్,ఖమర్ బాయ్, ఖాజా పాషా బాయ్, జాఫర్ భాయ్,జైలుద్దీన్ భాయ్, యూసుఫ్ బాబా,అహ్మద్ భాయ్,ఎండీ జమాల్,బాబుజని ఖాన్,సైద్ తాజద్దీన్, ఫైజుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం టెంపుల్ ఇన్ఫర్మేషన్ యాప్ ఏర్పాటు



**భద్రాచలం మార్చి 14 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం సీతా రామచంద్ర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో .భద్రాచలం టెంపుల్ ఇన్ఫర్మేషన్ యాప్. ప్రారంభిస్తున్నట్లు ఈవో రమాదేవి విలేకరుల సమావేశంలో తెలిపారు ఆమె మాట్లాడుతూ శ్రీరామనవమి పట్టాభిషేక మహోత్సవాలు లకు దేశ నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఈ ఇన్ఫర్మేషన్ యాప్ సౌకర్యంగా ఉంటుందని తెలిపారు మన సెల్ ఫోన్ లో ఈ యాప్ ని డౌన్లోడ్ చేసుకున్నట్లయితే భద్రాచల రామాలయానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలుసుకోవచ్చునని రూట్ మ్యాప్‌ని కూడా తెలియజేస్తూ . భద్రాచలం చుట్టుపక్కల ఉన్న చూడవలసిన ప్రదేశాలు పర్ణశాల. జటాయి మండపం. భక్త రామదాసు మందిరం. ట్రైబల్ మ్యూజియం. అలాగే పాపికొండలు దేవాలయసమాచారాన్ని మొత్తం ఈ యాప్‌లో పొందుపరిచినట్లు తెలిపారు ప్రతిదీ ఆన్లైన్ ద్వారానే భక్తులకు సౌకర్యాలు కలగ చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పూజారులు పాల్గొన్నారు



# అమ్మవారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల







**కొత్తగూడెం/ దమ్మపేట, మార్చి 14 నవభూమి ప్రతినిధి :** దమ్మపేట మండల పరిధిలోని మొద్దుల గూడెం గ్రామంలో ఏకుల పోతమ్మ తిరునాళ్ల మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం గండుగులపల్లి లో కూకలకుంట వెంకటేశ్వరరావు కుమార్తె వివాహం ఈనెల 15 న జరుగుతుండగా ముందుగా వెంకటేశ్వరరావు నివాసానికి వెళ్లి వధువును ఆశీర్వదించారు .లింగాలపల్లి మామిడి తోట ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాసాని నాగప్రసాద్, కలకుంట నాగబాబు, దొడ్డ ప్రసాద్,అచ్యుత రావు,మండల కాంగ్రెస్ నాయకులు,ఉన్నారు.

# కనుల పండుగగా వేణుగోపాలుని కళ్యాణ మహోత్సవం



**జూలూరుపాడు, మార్చి 14 (నవభూమి ప్రతినిధి)–** వైదిక శాస్త్రం ప్రకారం పాల్గుణ మాస పౌర్ణమి రోజున కృష్ణుని కల్యాణ మహోత్సవం జరుపుకుంటారు. మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో పాలగుట్ట పై స్వయంభుగా వెలసిన రుక్మిణి సహిత సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణ వేడుకను శుక్ర వారం ఆలయ కమిటీ నిర్వాహకులు దేవస్థానం నూతన చైర్మన్ డిల్లీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేసి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అశేష సంఖ్యలో హాజరైన భక్తులు కళ్యాణాన్ని తిలకించి భక్తి పారవశ్యం లో పులకించిపోయారు.మండల కేంద్రంలో వెలసిన శ్రీ రుక్మిణీ,సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.హాజరైన భక్తులకు అన్న ప్రసాదం అందించారు.

# స్టేట్ బ్యాంక్ ఎటిఎంలోకి దూసుకెళ్లిన కారు

**రామగిరి మార్చి 14 నవభూమి:** రామగిరి మండలం సెంటనరి కాలనీ స్టేట్ బ్యాంకు ఏటీఎంలోకి శుక్రవారం కారు తీసుకెళ్లింది. సెంటనరీ కాలనీ ఎన్.సి క్వాటర్ చెందిన సింగరేణి అధికారి రవీందర్ కారు స్టేట్ బ్యాంకు ఎటిఎం లోకి ఒక్కసారి దూసుకు పోవడంతో ఏటీఎం యొక్క గద్దెకు ఢీకొని.

# మండలంలో హెూలీ సంబరాలు, జమలాపురం,బంజర,కంద్రిక గ్రామాల్లో బంజారా యువకుల సందడి





**ఏర్రుపాలెం, నవభూమి, మార్చి 14 :** హెూలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా బంజారా యువత ఆధ్వర్యం లో జమలాపురం,కంద్రిక,బంజర గ్రామా లలో యువతి,యువకులు రంగులు చల్లుకుంటూ హెూలీ వేడుకలు సంతోషం గా జరుపుకున్నారు.వివిధ ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహు మతులు అందించారు.జమలాపురం, పాతూరు తండాలో,ఎస్టి కాలనీలో డిజె సౌండ్ సిస్టం ఏర్పాటుచేసి యువత, చిన్నారులు, మహిళలు, పురుషులు పెద్ద ఎత్తునపాల్గొని ఉట్టి వేడుకను నిర్వ హించారు.చిన్నలు పెద్దలు తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఒకరినొకరు అలింగణం చేసుకుంటూ సంతోషంగా హెూలీని జరుపుకున్నారు.శత్రువులను కూడాస్నేహితులుగా మార్చే పండుగ హెూలీ అని అన్నారు.మనుషుల్లో ఉన్న చెడును తొలగించి మంచిని పెంచేదే హెూలీ అని తెలిపారు.

# జానపద కళాకారుల సంఘం అశ్వరావుపేట డివిజన్ అధ్యక్షుడిగా ఎండి మూర్తుజా



**అశ్వారావుపేట రూరల్ మార్చి 14 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్ష, ఆశ్వారావుపేట డివిజన్ అధ్యక్షుడిగా ఎండి మూర్తుజా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవలె జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సమక్షంలో జిల్లా, డివిజన్ కమిటీ ఎన్నిక జరగ్గా ఆశ్వారావుపేటకు చెందిన సీనియర్ కళాకారుడు మూర్తుజాను ఎన్నుకున్నారు. అనంతరం సంఘం బాధ్యులు, తోటి కళాకారులంతా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపీకలను అందించారు

# దొరికిన మొబైల్ ఫోన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగింత- శభాష్ మనోహర్

**రామగిరి మార్చి 14 నవభూమి:** రామగిరి మండలం బేగంపేట గ్రామంలోని టైర్ కొట్టు సమీపంలో శుక్రవారం రోడ్డుపై రెడ్ మీ మొబైల్ ఫోన్ కనిపించడంతో నవాబ్ పేట గ్రామానికి చెందిన కట్ట మనోహర్ తన తండ్రి శ్రీనివాస్ తో కలిసి మొబైల్ ఫోన్ ను రామగిరి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. దీంతో పోలీసులు మనోహర్ ను అభినందించారు.